




# తెలుగు
# సరళ భారతి
## ఐదవ తరగతి



CYAN MAGENTA YELLOW BLACK

# భారత సంవిధానము

## పార్ట్ – IV A

## ప్రాథమిక బాధ్యతలు

**51 ఎ) ప్రాథమిక బాధ్యతలు**

**ప్రతి పౌరుడు ఈ క్రింది బాధ్యతలను మనసారా స్వీకరించి బాధ్యతాయుతంగా ప్రవర్తించవలెను.**

ఎ) రాజ్యాంగ శాసనబద్ధుడై యుండుట. శాసనమందలి ఆశయములనూ, శాసనం స్థాపించే సంస్థలనూ, జాతీయ పతకాన్ని, జాతీయ గీతాన్ని అంకితభావంతో గౌరవించుట.

బి) స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తితో అన్ని రంగాలలో వ్యవహరించుట.

సి) దేశ సార్వభౌమత్వాన్ని, సమన్వయతనూ, సమగ్రతను రక్షించుట.

డి) దేశరక్షణలో అనుక్షణం సంసిద్ధుడై ఉండుట.

ఇ) ప్రజాజీవనంలో అన్యోన్యతనూ, భ్రాతృభావాన్ని పోషించుట, మత, భాష, ప్రాంతీయతత్త్వాలకు వర్గవైరుధ్యములకు అతీతముగా ఉండుట. స్త్రీలను అగౌరవపరచే ఆచారములను విడనాడుట.

ఎఫ్) అమూల్యమైన భారతీయ చారిత్రక సంపదనూ, సుసంపన్న సంస్కృతినీ పరిరక్షించుట.

జి) పర్యావరణాన్ని అడవులను, కొలనులనూ, నదులనూ రక్షించుట, అభివృద్ధి పరచుట, మృగరక్షణ జలజంతు జీవరాసులపై కరుణాత్రత.


హెచ్) శాస్త్రీయ మరియు మానవతా దృక్పథాలను అలవరచుకొనుట, జిజ్ఞాసను పెంపొందించు కొనుట, సంస్కరణ తత్వమును పెంపొందించుట.

ఐ) హింసను విడనాడుట, ప్రజల ఆస్తుల విధ్వంసం చర్యలను నిరోధించుట.

జె) వ్యక్తిత్వ శక్తి సామర్థ్యాల ఔన్నత్యాన్ని పెంపొందించుకొనుట ద్వారా మరియూ సమిష్టి కృషి ద్వారా అన్ని రంగాలలో గణనీయమైన స్థాయిని చేరుటకొరకు, శిఖరాగ్ర సాధనకొరకు నిరంతరం కృషి సల్పుట.

కె) రక్షకులు లేదా సంరక్షకులుగా ఉన్నవారందరూ ఆరు నుంచి 14 సంవత్సరముల లోపల పసివారికి విద్యాభ్యాసము చేయు అవకాశమును కల్పించవలెను.

## గడి-నుడి పూరించండి.








**ఉపాధ్యాయులకు సూచన:** తెలుగు, మరాఠీ సంస్కృతుల మేళవింపుగా చిత్రించబడిన ఈ పుస్తకము యొక్క ముఖచిత్ర, మలిచిత్రముల గురించి ప్రస్తావనలో పేర్కొనబడినది. దీనిని గురించి మరియు విద్యార్థులకు వివిధ కళలయందుగల అభిరుచి, అభినివేశముల గురించి తరగతిలో చర్చ జరుపవలెను. పిల్లలు తమ అభిప్రాయాలను తెలుగు భాషలో స్వేచ్ఛగా వ్యక్తపరచుటకు తోడ్పడవలెను. ప్రోత్సహించవలెను.


## కింది పదాలను వర్ణమాల క్రమంలో రాయండి.

అరక
ఇచట
ఐదవ
ఊడ
ఇల
ఔనట
ఒర
అందరం
ఓణంపండగ
ఉడత
ఈత
ఉంగరం
ఇగం
ఈల
అందలం
ఎండ
ఔర
ఔదల
ఋణం
ఆట
ఊట
ఆరవ
ఈక

విద్యావిభాగపు మంజూరు క్రమసంఖ్య : ప్రాశిసం/ 2014-15/637 /మంజూరు/ D-505/343 తేది: 13/1/2015




మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె - 411 004.




మీ స్మార్ట్‌ఫోన్‌తో DIKSHA APP నుపయోగించి పాఠ్యపుస్తకంలో మొదటి పుటలోని QR CODE ను స్కాన్ చేసిన డిజిటల్ పాఠ్యపుస్తకం మరియు ప్రతి పాఠంలోని QR CODE ను స్కాన్ చేసిన ఆ పాఠానికి సంబంధించిన అధ్యయన-అధ్యాపనలకు ఉపయుక్తమగు దృక్-శ్రావ్య సాహిత్యం లభిస్తుంది.

ప్రథమ ప్రచురణ : 2015
పునర్ముద్రణ : 2022

ముఖ్య సమన్వయకులు
శ్రీమతి ప్రాచీ రవీంద్ర సాఠే

సంపాదక మండలి :
శ్రీమతి భమిడిపాటి శారద– అధ్యక్షులు
శ్రీమతి టి. సుశీల– సభ్యులు
శ్రీమతి ఎమ్. విద్యా బెనర్జీ– సభ్యులు
శ్రీమతి కె. అనూరాధ– సభ్యులు
శ్రీ. భూమనపల్లి విజయభాస్కర్‌రెడ్డి– సభ్యులు
డా॥ శ్రీమతి తులసీభారత్, సభ్య కార్యదర్శి

ప్రధాన సంయోజకులు:
డా॥ శ్రీమతి తులసీభారత్,
విశేషాధికారిణి– తెలుగు,
మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు
పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె.

ప్రకాశకులు :
శ్రీ. వివేక్ ఉత్తం గోసావి– నియంత్రకులు
మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు
పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, ప్రభాదేవి,
ముంబయి–25.

నిర్మితి :
శ్రీ. సచ్చితానంద అఫ్లే– ముఖ్య నిర్మితి అధికారి
శ్రీ. సందీప్ అజ్‌గావ్‌కర్– నిర్మితి అధికారి

ముఖచిత్రము, చిత్రములు :
శ్రీ. ప్రమోద్ విజయ్ పాటిల్

అక్షరకూర్పు :
క్వింటెక్స్, ముంబయి

కాగితము :
70 జి.యస్.ఎమ్ క్రీమ్‌వోవ్

ముద్రణాదేశము :
N/PB/2022-23/Qty.

ముద్రణ :

© మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె–411004

ఈ పుస్తకమునకు సంబంధించిన సర్వహక్కులు మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థవి. మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ సంచాలకుల లిఖితపూర్వక అనుమతి లేనిదే ఈ పుస్తకమునందలి ఏ భాగమును గాని ఉటంకించుట లేదా పునర్ముద్రించుట చేయరాదు.

## ప్రస్తావన

'బాలల ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం–2009' మరియు 'జాతీయ విద్యాప్రణాళిక చట్రం– 2005' దృష్టియందుంచుకొని మహారాష్ట్ర రాష్ట్రంలో 'ప్రాథమిక విద్యాప్రణాళిక–2012' తయారు చేయబడినది. ఈ ప్రభుత్వామోదిత విద్యా ప్రణాళిక ప్రకారం ఇంగ్లీషు మాధ్యమములో సంయుక్త భాషగా హిందీతోబాటు ఐచ్ఛికంగా (50 మార్కులకు) తెలుగు నభ్యసింపగోరు విద్యార్థుల కొరకు సంయుక్తభాష పాఠ్యప్రణాళిక రూపొందింపబడినది. ఈ పాఠ్యప్రణాళిక ఆధారంగా రూపొందించిన ఈ **5వ తరగతి 'సరళభారతి'** పాఠ్యపుస్తకమును మీకందించుచున్నందులకు మిక్కిలి ఆనందించుచున్నాము.

ఇంగ్లీషు మాధ్యమము ద్వారా విద్యనభ్యసించు విద్యార్థులు తమ మాతృభాషను అవగాహన చేసికొనుట, చక్కగా మాట్లాడుట, చదువుట, రాయుట వంటి ప్రాథమిక భాషానైపుణ్యాలను పొంది నిత్యజీవితంలో తమ మాతృభాషను ఉపయోగించుకొనుటకు అనువుగా ఈ పాఠ్యపుస్తకము తయారు చేయబడినది.

తెలుగు, మరాఠీ భాషీయుల ఆచార–వ్యవహారములు, సంస్కృతి–సంప్రదాయములు, ఆట–పాటలు మొదలగు వాటిలో అనేక సామ్యములున్నవి. ఈ పుస్తకము మహారాష్ట్రములో తెలుగు భాషను అభ్యసించు విద్యార్థుల కొరకు తయారు చేయబడినది. కావున ఈ రెండు సంస్కృతుల మేళవింపుగా పాఠశాల వార్షికోత్సవంలో విద్యార్థులు 'లెఝిమ్, ఝాంజ్, ఢోల్ వాద్యములను, కూచిపూడి నాట్యమును ప్రదర్శించుచున్నట్లు పాఠ్యపుస్తకపు ముఖచిత్ర, మలిచిత్రములు చిత్రించబడినవి అందరికీ ఆహ్లాదాన్ని కలిగించే ఈ కళలను గురించి ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించి వారు నేర్చుకొనునట్లు ప్రోత్సహించవచ్చును.

ఈ పాఠ్యపుస్తకం దోషరహితంగా, ప్రామాణికంగా ఉండుట కొరకు మహారాష్ట్రలోని అన్ని ప్రాంతాల తెలుగు ఉపాధ్యాయులు, విద్యా నిపుణులు, విషయ నిపుణులచేత సమీక్షింపబడినది. వారి సూచనలు, అభిప్రాయాలను పరిశీలించి తగిన సవరణలుగావించి తెలుగు భాషా సమితి ఈ పాఠ్యపుస్తకానికి తుది స్వరూపమునిచ్చినది. పాఠ్యపుస్తక సంస్థ తెలుగు భాషా సమితి మరియు చిత్రకారుల కృషి ఫలితంగా ఈ పుస్తకం రూపొందినది. వీరందరికి మరియు సమీక్షకులకు సంస్థ తరఫున మనఃపూర్వక కృతజ్ఞతలు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఈ పుస్తకమును ఆదరిస్తారని ఆశిస్తున్నాము.

(చం. బోర్‌కర్)
సంచాలకులు
మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి
మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె–4

స్థలం : పుణె
తేది : 16–09–2014

# భారత సంవిధానము

## ప్రస్తావన

**భారతదేశ ప్రజలమగు మేము**, భారతదేశమును **సార్వభౌమ్య**
**సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణరాజ్యముగ**
నెలకొల్పుటకు మరియు అందలి పౌరులెల్లరకు
సామాజిక, ఆర్థిక, రాజకీయ **న్యాయమును**,
భావము, భావప్రకటన, విశ్వాసము,
ధర్మము, ఆరాధన -- వీటి **స్వాతంత్ర్యమును**,
అంతస్తులోను, అవకాశములోను **సమానత్వమును**
చేకూర్చుటకు; మరియు వారందరిలో
వ్యక్తి గౌరవమును, జాత్యైక్యతను,
అఖండతను తప్పక ఒనగూర్చు **సౌభ్రాత్రమును**,
పెంపొందించుటకు; సత్యనిష్ఠా పూర్వకముగ తీర్మానించుకొని,
ఈ 1949వ సంవత్సరము నవంబరు ఇరువది యారవ
దినమున **మా సంవిధాన సభయందు ఇందుమూలముగ,**
**ఈ సంవిధానమును అంగీకరించి, అధిశాసనము చేసి**
**మాకు మేము ఇచ్చుకొన్నవారమైతిమి.**

## జాతీయ గీతము

జనగణమన – అధినాయక జయ హే
భారత – భాగ్యవిధాతా
పంజాబ, సింధు, గుజరాత, మరాఠా,
ద్రావిడ, ఉత్కల, బంగ,
వింధ్య, హిమాచల, యమునా, గంగా,
ఉచ్ఛల జలధితరంగ,
తవ శుభ నామే జాగే, తవ శుభ ఆశిస మాగే,
గాహే తవ జయగాథా,
జనగణ మంగలదాయక జయ హే,
భారత – భాగ్యవిధాతా
జయ హే, జయ హే, జయ హే,
జయ జయ జయ, జయ హే

## ప్రతిజ్ఞ

భారతదేశం నా మాతృభూమి. భారతీయులందరు నా సహోదరులు.

నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను. సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం. దీనికి అర్హత పొందడానికి సర్వదా నేను కృషిచేస్తాను.

నా తల్లిదండ్రుల్ని, ఉపాధ్యాయుల్ని, పెద్దలందర్ని గౌరవిస్తాను. ప్రతివారితోను మర్యాదగా నడచుకొంటాను.

నా దేశంపట్ల, నా ప్రజలపట్ల సేవానిరతితో ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికి మూలం.

## 5వ తరగతి – (తెలుగు – సంయుక్తభాష) అధ్యయన ఫలితాలు

| అధ్యయన–అధ్యాపన ప్రక్రియ | అధ్యయన ఫలితాలు |
|---|---|
| **విద్యార్థులందరికి (విభిన్నంగా సమర్థులైన పిల్లలతో సహా) వ్యక్తిగతంగా, జట్టులలో కృత్యాలు చేయు అవకాశం, ప్రోత్సాహం లభించుటకు–**<br>• తను భాషలో తను భావాలను చెప్పడం, మాట్లాడుటకు తగినంత స్వేచ్ఛ మరియు అవకాశం ఉండాలి.<br>• పరిసరాల్లోని పరిచిత వస్తువులు, పండ్లు, కూరగాయలు, రుచులు, రంగులు, వారములు, జంతువులు, పక్షులు వాని అరుపులు చెప్పగలగాలి.<br>• నేను – నా కుటుంబం, పరిసరాలు, పెంపుడు జంతువులు, మా బడితోట మొదలగు వాని గురించి చిత్రాల ఆధారంగా చెప్పగలగాలి.<br>• చిత్రములు ఆధారంగా కథలను చెప్పగలగాలి. సన్నివేశాలు వర్ణించగలగాలి.<br>• విన్న, చదివిన, పాఠ్య, పాఠ్యేతర కథలు, గేయాలను స్పష్టమైన ఉచ్చారణతో, తగిన హెచ్చుతగ్గులు పాటిస్తూ అర్థవంతంగా ప్రకాశపఠనం చేయగలగాలి.<br>• పాఠ్యభాగంలోని పరిచిత అక్షరాలను, గణితాలను ద్విత్వ, సంయుక్తాక్షరాలను, పదాలను చూచి తప్పులు లేకుండా గుండ్రంగా, శుభ్రంగా రాయగలగాలి. అడిగిన ప్రశ్నలకు జవాబులు చెప్పగలగాలి, రాయగలగాలి.<br>• అచ్చులు, హల్లులు, పదాలు, వచనం, లింగం, విరామచిహ్నం నామవాచక, సర్వనామాలు మొదలగువానిని గురించి తెలుసుకొనగలగాలి.<br>• విద్యార్థులకు పరిచితమైన పదాలను నిత్య వ్యవహారంలో తగిన విధంగా ఉపయోగించగలగాలి.<br>• చిత్రాలతో కూడిన గడినుడి, పజిల్స్, పొడుపు కథలకు జవాబులు కనిపెట్టగలగాలి. | **అధ్యయనార్థి–**<br>05.LN.01 వివిధ ఉద్దేశాలను సాధించుటకు, తను భాష లేదా/పాఠశాలలోని మాధ్యమ భాషనుపయోగించి మాట్లాడుతారు. ఉదా. గేయాలు, కథలు, వినుట, తెలుసుకొనుటకు ప్రశ్నలు అడుగుట, స్వీయ అనుభవాలను పంచుకొనుట.<br>05.LN.02 పరిసరాల్లోని పరిచిత వస్తువులు, పూలు, పండ్లు, కూరగాయలు, రంగులు, వారములు, జంతువులు, పక్షులు వాని అరుపులు చెప్తారు.<br>05.LN.03 చిత్రమాలిక వర్ణించి చెప్పుటలో సహాయపడుతారు. సరైన పద్ధతిలో వర్ణించినందుకు సంతృప్తి పడుతారు.<br>05.LN.04 చిత్రముల ఆధారంగా కథలను, సన్నివేశాలను గుర్తుచేసుకొంటారు. కథలను చెప్పడంలోని, వినడంలోనూ వినోదాన్ని, ఆనందాన్ని పొందుతారు.<br>05.LN.05 విన్న, చదివిన పాఠ్య, పాఠ్యేతర కథలు, గేయాలను స్పష్టమైన ఉచ్చారణతో, తగిన హెచ్చుతగ్గులు, పాటిస్తూ అర్థవంతంగా ప్రకాశపఠనం చేస్తారు. ఆనందం పొందుతారు.<br>05.LN.06 పాఠ్యభాగంలోని పరిచిత అక్షరాలను, గుణింతాలను ద్విత్వ, సంయుక్తాక్షరాలను పదాలను చూచి తప్పులు లేకుండా గుండ్రంగా, శుభ్రంగా రాస్తారు. అడిగిన ప్రశ్నలకు జవాబులు చెప్తారు, రాస్తారు.<br>05.LN.07 అచ్చులు, హల్లులు, పదాలు, వచనం, లింగం, విరామచిహ్నలు, నామవాచక, సర్వనామాలు మొదలగు వానిని గురించి తెలుసుకొని రాస్తారు.<br>05.LN.08 విద్యార్థులకు పరిచితమైన పదాలను నిత్య వ్యవహారంలో తగిన విధంగా ఉపయోగిస్తారు.<br>05.LN.09 సమన్వయంతో తార్కికంగా ఆలోచించడం వలన పదాలు గుర్తిస్తారు. కార్యక్రమంలో పాల్గొన్నందుకు ఆనందిస్తారు. |

# విషయ సూచిక


| క్రమ సంఖ్య | పాఠం | పుట సంఖ్య |
|---|---|---|
| 1. | భావి పౌరులం | 1 |
| 2. | పండుగలు (సంభాషణ) | 2 |
| 3. | వారముల పాట | 3 |
| 4. | అచ్చులు | 4-5 |
| 5. | అంకెల పాట | 6 |
| 6. | హల్లులు | 7-8 |
| 7. | వర్ణమాల | 9 |
| 8. | తెలుసుకోనవె ! బాలా !<br>– శ్రీ అలపర్తి వేంకటసుబ్బారావు | 10 |
| 9. | పద తోరణం | 11-12 |
| 10. | గుణింతం | 13-17, 19-21 |
| 11. | కాలాలు | 18 |
| 12. | రామాయణం | 22-23 |
| 13. | ద్విత్వాక్షరాలు | 24-28, 31-34 |
| 14. | తొందరపాటు తగదు<br>– శ్రీ ఆళ్ళ రాఘవయ్య | 29-30 |
| 15. | సంయుక్తాక్షరాలు | 35-36 |
| 16. | నీరు– మీరు (సంభాషణ) | 37 |
| 17. | రుచుల గేయం | 38-39 |
| 18. | నేనెవరు ? | 40 |
| 19. | ఐకమత్యమే మహాబలం | 41 |
| 20. | సుమతీ ! – బద్దెన | 42 |




# 1. భావి పౌరులం



భారతదేశపు భావిపౌరులం
భవితవ్యానికి భాగస్వాములం
బాధ్యతనెరిగి బ్రతికే వాళ్ళం
భావితరానికి పునాదిరాళ్ళం.



కార్మిక, కర్షక శ్రామిక జీవులు
మన దేశానికి వెన్నుపూసలు
వారి రక్షణే దేశ రక్షణ
వారి పరిశ్రమే మన జీవనము.

సోమరి తనమునకు సమాధికట్టి
సహకారముతో సాధన చేసి
స్వాతంత్ర్యాన్ని నిలబెడతాం
సమ సమాజం స్థాపిస్తాం.









ఉ.సూ: విద్యార్థులతో గేయాన్ని స్పష్టమైన ఉచ్చారణతో, స్వరంలో హెచ్చుతగ్గులు పాటిస్తూ అర్థవంతంగా పాడించండి.

# ౨. పండుగలు (సంభాషణ)

కింది చిత్రాలను గమనించండి.
ఆయా పండుగలను గురించి సంభాషించండి.










Y1JT3I

# 3. వారముల పాట



| | |
|---|---|
| అమ్మాయి పుట్టింది | ఆదివారము |
| సోద్యాలు చూపింది | సోమవారము |
| మాటలెన్నో పలికింది | మంగళవారము |
| బుద్ధులెన్నో నేర్చింది | బుధవారము |
| గురువులను కొలిచింది | గురువారము |
| చదువులను చదివింది | శుక్రవారము |
| ఆటలెన్నో ఆడింది | శనివారము |







మౌఖిక ప్రశ్నలు :

1. అమ్మాయి ఏ వారం పుట్టింది ?
2. ఏ వారం మాటలాడింది ?
3. బుధవారం నాడు ఏమి చేసింది ?
4. గురువులను ఏ వారం కొలిచింది ?
5. శనివారం నాడు ఏమి చేసింది ?
6. చదువులు ఏ వారం చదివింది ?

# 4. అచ్చులు




అరటి



ఆవు



ఇల్లు



ఈగ



ఉడుత



ఊయల



ఋషి

ౠ

ౠ

అ అరటి　　ఆ ఆవు　　ఇ ఇల్లు


చుక్కలు కలపండి – అక్షరాలు చదవండి

అ　ఆ　ఇ　ఈ

ఉ　ఊ　ఋ　ౠ



ఎలుక



ఏనుగు



ఐదు




ఒంటె



ఓడ



ఔషధం



అంగడి




అః

## చుక్కలు కలపండి – అక్షరాలు చదవండి

ఎ ఏ ఐ ఒ

ఓ ఔ అం అః

Y23K6T

# 5. అంకెల పాట

౧ ఒకటి

౨ రెండు

౩ మూడు

౪ నాలుగు

౫ ఐదు

౬ ఆరు

౭ ఏడు

౮ ఎనిమిది

౯ తొమ్మిది

౦ సున్న

ఒక్కటి ఓ చెలియా
రెండూ రోకళ్ళూ
మూడు ముచ్చెలుకా
నాలుగు నందన్నా
అయిదుం బేడల్లు
ఆరుం జవ్వాది
ఏడూ యెలమంద
ఎనిమిది మనమంద
తొమ్మిది తోబుట్టు
పది పట్టెడు




కింది అంకెలను అక్షరాలలో రాసి వాటి తెలుగు అంకెలను గడులలో రాయండి.


| | | | | | |
|---|---|---|---|---|---|
| 2 | .................... | ☐ | 10 | .................... | ☐ |
| 6 | .................... | ☐ | 1 | .................... | ☐ |
| 5 | .................... | ☐ | 9 | .................... | ☐ |
| 3 | .................... | ☐ | 7 | .................... | ☐ |
| 8 | .................... | ☐ | 4 | .................... | ☐ |

# ౬. హల్లులు


కలం



ఖరం


గంట


ఘనం


ఙ

ఙ


చరఖా


ఛగల


జడ



ఝషం


ఞ

ఞ


టపా


కంఠం



డబ్బా


ఢమరు


బాణం


తల



కథ


గద


ధనం



నగ


పడగ


ఫలం



బడి


భవనం



మర


యజ్ఞం


రథం



లత


వల


శంఖం


వేషం


సగం


హయం


తాళం


నక్షత్రం


ఱంపం

# 7. వర్ణమాల

## అచ్చులు

అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ

ఎ ఏ ఐ ఒ ఓ ఔ అం అః

## హల్లులు

క ఖ గ ఘ ఙ

చ ౘ ఛ జ ౙ ఝ ఞ

ట ఠ డ ఢ ణ

త థ ద ధ న

ప ఫ బ భ మ

య ర ఱ ల వ

శ ష స హ ళ

క్ష





ఉపాధ్యాయులకు సూచన: 'ౠ' ప్రస్తుత వ్యవహారంలో లేదు. 'ౘ, ౙ' ల ఉచ్చారణ వాడుకలో కలదు కానీ వ్రాతలో పాటించడం లేదు. 'క్ష' సంయుక్తాక్షరంగా వ్యవహారం.

### ఖాళీలను పూరించండి.

1. ____ ల (ఆ/అ)
2. ____ క (ఇ/ఈ)
3. ____ డ (ఉ/ఊ)
4. ____ డవ (క్ష/క)
5. ప ____ క (ల/ళ)
6. హం ____ (స/న)

### అక్షరాలను వరుసలో పూరించండి.

1. అ ____ ____ ఈ
2. ____ ఊ ____ ౠ
3. ఎ ____ ____ ఒ ____ ____ అం
4. క ____ ____ ఘ ____
5. ట ____ డ ____ ____
6. య ____ ____ వ శ ____ స ____

# 8. తెలుసుకొనవె ! బాలా !



తెలుసుకొనవె ! బాలా !
ఇవి తెలుసుకొనవె ! బాలా !



ముగ్గు తెలుపు రంగూ !
మసి బొగ్గు నలుపు రంగూ !



మబ్బు నీలి రంగూ !
చేమంతి పసుపు రంగూ !





తిలక మెరుపు రంగూ !
రామ చిలుక ఆకుపచ్చా !



వంగ పువ్వు ఊదా !
ఇల రంగు లివే ఏడూ !



తెలుసుకొనవె ! బాలా !
ఇక తెలుసుకొనవె ! బాలా !

మౌఖిక ప్రశ్నలు :

1. తెలుపు రంగులో ఉండే కొన్ని పూల పేర్లు చెప్పండి.
2. రామచిలుక ఏ రంగులో ఉంటుంది ?
3. ఇంద్ర ధనుస్సులో ఉండే ఏడు రంగుల పేర్లను చెప్పండి.
4. వంగ పువ్వు ఏ రంగులో ఉంటుంది ?
5. నీకు ఏ రంగు అంటే ఇష్టం ?
6. ఆకుపచ్చ రంగులో ఉండే కొన్ని కూరగాయల పేర్లు చెప్పండి.

Y354DE

# 9. పద తోరణం

అర అరక ఆట ఆమడ ఇల ఇచట ఈగ ఈత ఉష

ఉడత ఊట ఊడ ఎకరం ఎద ఎడమ ఏతం ఏకం

ఐదవ ఒక ఓడ ఓణం ఔషధం అంబ అంచ అందం

కలం కడవ ఖరం ఖగం గద గడప ఘటం ఘనం

చదర చంచ ఛగల జడ జత జగడం ఝషం టకటక

కంఠం మఠం డంబం ఢంక ఢమఢమ కణం

రణం తల తరక రథం కథ దశ దండం ధర ధనం

నగ నడక పనస పలక ఫలం ఫణం బరమ బలపం

భవనం భయం మర మడమ యతనం యశం


రయం రభస లవంగం లంక వడ వరద శకటం శరం

షండం సరం సగం హంస హలం కళ దళం క్షమ క్షణం

## చిత్రాలను చూచి పదాలు రాయండి.







______ ______ ______

## పదాలను పూరించండి




ఉ — త



భ — న



— గం



— స

## అక్షరాలు సవరించి పదాన్ని రాయండి.

1. వడక ______ 2. టంగ ______ 3. లయఊ ______

4. గపడ ______ 5. కలట ______ 6. డమమ ______

మీ పేరు చూసి రాయండి.

ఉదా: రమ

Y3DZF2


# 10 గుణింతం

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| అ | ✓ | తలకట్టు | క్ | + | అ | = | క |
| ఆ | ా | దీర్ఘము | క్ | + | ఆ | = | కా |
| ఇ | ి | గుడి | క్ | + | ఇ | = | కి |
| ఈ | ీ | గుడి దీర్ఘము | క్ | + | ఈ | = | కీ |
| ఉ | ు | కొమ్ము | క్ | + | ఉ | = | కు |
| ఊ | ూ | కొమ్ము దీర్ఘము | క్ | + | ఊ | = | కూ |
| ఋ | ృ | సుడి | క్ | + | ఋ | = | కృ |
| ౠ | ౄ | సుడి దీర్ఘము | క్ | + | ౠ | = | కౄ |
| ఎ | ె | ఎత్వము | క్ | + | ఎ | = | కె |
| ఏ | ే | ఏత్వము | క్ | + | ఏ | = | కే |
| ఐ | ై | ఐత్వము | క్ | + | ఐ | = | కై |
| ఒ | ొ | ఒత్వము | క్ | + | ఒ | = | కొ |
| ఓ | ో | ఓత్వము | క్ | + | ఓ | = | కో |
| ఔ | ౌ | ఔత్వము | క్ | + | ఔ | = | కౌ |



ఉపాధ్యాయులకు సూచన: గుణింత అక్షరాలు ఎలా ఏర్పడ్డాయో గమనించునట్లు చూడండి

✓




గడప

| | |
|---|---|
| అల | పనస |
| వల | పలక |
| కల | కడవ |

**కమల నడక హంస నడక**

ా




తామర

| | |
|---|---|
| మాట | జాతర |
| పాట | కాకర |
| బాట | వానరం |

**మా పాప బంగారు పాప**

---

ి



చిలక

| | |
|---|---|
| గిరి | పిలక |
| సిరి | కిటికి |
| శిల | మిడత |

**ఆ గిలక పాప గిలక**

ీ



వీణ

| | |
|---|---|
| సీత | దీపం |
| పీట | మీగడ |
| బీర | శివాజీ |

**జీజాబాయి వీరమాత**

## I. ప్రాస పదాలను జతచేయండి.



| | |
|---|---|
| కల | మాత |
| మాట | వల |
| జాతర | బాట |
| తాత | పాతర |

## II. మొదటి అక్షరానికి 'దీర్ఘం' పెట్టి చెప్పండి-రాయండి.

పదం : పాదం　　　　వరం : ____________

కలం : ____________　　　　జమ : ____________

## III. 'క' అక్షరంతో మొదలగు పదాలు, 'క' చివరి అక్షరంగా కల పదాలు ఐదింటిని రాయండి.

కమల : పలక

1. ____________ ____________
2. ____________ ____________
3. ____________ ____________
4. ____________ ____________
5. ____________ ____________

## IV. కుండలీకరణాలలోని అక్షరాలనుపయోగించి 'ి, ీ' లతో వచ్చే పేర్లు రాయండి. (లీ,గి,గీ,రీ,కి)

**ఉదా:** విమల　　సీత　　జాన____　　____త

____రిజ　　. ____ల　　కి ____ టి　　____రీశం

## V. రెండు పదాలను కలిపి కొత్త పదాలు రాయండి.

పాప + జడ = [ ]

వీర + మాత = [ ]

బీర + తీగ = [ ]

## VI. పొడుపు కథలు విప్పండి-చెప్పండి.

**ఉదా:** మా తాత డబ్బును లెక్కపెట్టలేం.
మా అవ్వ చీర మడతపెట్టలేం.

**జవాబు :** నక్షత్రాలు, ఆకాశం.




1. కిటకిట తలుపులు
కిటారు తలుపులు
ఎప్పుడు తెరచిన
చప్పుడు కావు.

**జవాబు :** ..............................

2. పై నొక పలక
కిందొక పలక
పలకల నడుమ
మెలికల పాము.

**జవాబు :** ..............................

## ు



గుడి

| | |
|---|---|
| ముడి | కురులు |
| పులి | గురువు |
| గుహ | పురుగు |

**గురువుల మాట వినుము**

## ూ




కూజా

| | |
|---|---|
| సూది | కూతురు |
| పూలు | శూలము |
| మూట | తూరుపు |

**రాముడు దశరథుని కుమారుడు**

---

## ృ



వృక్షము

| | |
|---|---|
| కృతి | గృహం |
| శృతి | నృపుడు |
| కృప | తృణం |

**మాతృ భాష మృదుమధురము**

## ె





గెల

| | |
|---|---|
| వెల | చెరకు |
| మెడ | తెలుగు |
| చెవి | వెలుగు |

**ఆ గెల వెల ఎంత ?**

- బొమ్మతో పదాన్ని జత చేసి కొత్త పదాన్ని రాయండి.

 + గుహ = ______

 + పూవు = ______

 + నీరు = ______

- కింది పదాలను పట్టికలో వేరు చేసి రాయండి.

(నురుగు, గూడు, చురుకు, దూడ, మూడు, తుపాకి, రూపాయి, పులుపు, జూలు, సుడి)

| ు | ూ |
|---|---|
| ఉదా: నురుగు | ఉదా: గూడు |

- కింది అక్షరాలను జతపరచి పదం రాయండి




కృ — తం, షి, తి, ష్ణ, ప

కృతం ______

______ ______

______ ______

- బొమ్మలను చూసి పదాలు రాయండి.


# 11. కాలాలు



మెండుగ ఎండలు మండేకాలం

చెరువులు దొరువులు ఎండేకాలం

ఏ కాలం ? ఎండాకాలం.



జోరున వానలు కురిసే కాలం

వానలు వరదలు వచ్చే కాలం

ఏ కాలం ? వానాకాలం.




గలగల ఆకులు రాలేకాలం

గజగజ చలి వణికించేకాలం

ఏ కాలం ? చలికాలం.

## ే




తేలు

| | |
|---|---|
| గేదె | నేరేడు |
| పేరు | తేయాకు |
| వేప | జేజేలు |

**భారతమాతకు జేజేలు.**

## ై




రైలు

| | |
|---|---|
| రైతు | దైవము |
| మైలు | తైలము |
| పైరు | పైకము |

**ఈ రైలు మా ఊరి రైలు.**

## ొ




కొంగ

| | |
|---|---|
| కొన | కొడుకు |
| తొన | పొలము |
| దొర | పొదుపు |

**కొంగ ఎగిరింది.**

## ో



టోపి

| | |
|---|---|
| కోతి | తోడేలు |
| కోడి | కోకిల |
| గోరు | మోకాలు |

**కోడి కూసింది.**

**1. అక్షరాలను సరిచేసి చదవండి–రాయండి.**

ఉదా: మెకు : **మేకు**

1. తెలు : _______
2. దెవి : _______
3. కెళి : _______
4. జెబు : _______
5. పెరు : _______

**2. చదవండి–రాయండి.**

నా పేరు శైలజ. మా ఊరు మైలారం.
నేను సైకిలుపై బజారుకి బయలుదేరాను.
పైరు బాగా పెరిగింది. రైలు వేగంగా పోతుంది.


**3. ‘ొ’, ‘ో’ లతో ఖాళీలను పూరించండి. పదాలను చదవండి.**

| ొ | ో | ొ | ో |
|---|---|---|---|
| కొడుకు | కోడలు | నొసలు | నోటు |
| గొలుసు | ___రు | పొగ | ___రు |
| ___డిమ | తోట | ___దలు | మోకాలు |
| దొండ | ___మ | రొద | ___లు |

**4. చిత్రాలను చూచి పదాలు రాయండి.**


__________


__________

__________


__________




__________


__________



CMYK 20

## ౌ



నౌక

| | |
|---|---|
| గౌను | పౌరుడు |
| చౌక | సౌధము |
| శౌరి | నౌకరు |

నేటి బాలలే రేపటి పౌరులు.

## ం



నంది

| | |
|---|---|
| గంట | కంచం |
| దండ | మంచం |
| నంది | పంజరం |

గాంధీ తాత మన జాతిపిత.

- **అక్షరాలు సరిచేసి పదాలు చెప్పండి, రాయండి.**

1. త గౌ మి : ____________
2. చం మం : ____________
3. డు తౌ : ____________
4. డ దం : ____________

**ప్రాసపదాలను చదవండి మరికొన్ని రాయండి**

1. బిలబిల
2. కిలకిల
3. వల___
4. మల___
5. మిలమిల
6. ____________
7. ____________
8. ____________

### 'క' గుణింతంతో వచ్చేపదాలు చెప్పండి.

జ్ఞానేంద్రియాల్లో ముఖ్యమైనది ☐ ☐

కావ్.... కావ్..... మని అరిచే పక్షి ☐ ☐

రాజులు తలపై ధరించేది ☐ ☐ ☐

చిన్న పురుగు ☐ ట ☐

దొంగలను చూచి భౌ భౌ మనేది ☐ ☐

నీళ్ళు నింపే మట్టి పాత్ర ☐ ☐

మురళీధరునికి మరో పేరు ☐ ☐ ☐

అడవిలోని జంతువులు ☐ ☐ మృ ☐ ☐

అలకు మరో పేరు ☐ ర ☐

కెవ్వున అరిచే అరుపు ☐ ☐

భరతుని తల్లి ☐ ☐ ☐

పొడుగు కాళ్ళ తెల్లని పక్షి ☐ ☐

పొద్దున మనల్ని నిద్ర లేపుతుంది ☐ ☐

ధృతరాష్ట్రుని నూర్గురు కుమారులు ☐ ☐ ☐ ☐

చలికి కప్పుకునేది ☐ ☐ ళి

క పక్కన విసర్గ పెడితే..... ☐



CMYK
21

# 12. రామాయణము



అనగనగా ఒక రాజు. ఆ రాజు పేరు దశరథుడు. ఆయనకు నలుగురు కుమారులు. వారిలో మొదటి కుమారుడు రాముడు. అతడు గాధేయుని కోరికపై అడవికి పోయి మునుల యాగములను కాపాడెను. తరువాత మిథిలా నగరమునకు వెడలి, శివుని ధనువు విరిచి సీతను వివాహమాడెను.

కైకేయి రాముని అడవికి పంపమని దశరథుని కోరెను. ఆమె కోరిక మేరకు రాముడు అడవికి పోయెను. అతనితో సీత మరియు అతని సోదరుడు కూడా అడవికి వెడలిరి.

రాముడు లేని సమయమున రావణుడు తాపస వేషమున సీతను అపహరించెను. రావణుడు లంకకు అధిపతి. రాముడు మరియు అతని సోదరుడు సీత కొరకు వెదకిరి. కాని ఆమె జాడ తెలియలేదు. ఆ సమయమున జటాయువు, ‘‘రావణుడు సీతను అపహరించుకొని వెడలెను’’ అని వారికి తెలిపెను. రామునికి వానరులతో చెలిమి కుదిరెను. వెదకి వెదకి హనుమంతుడు లంకలో సీతను చూచెను. రామునికి తెలిపెను. రాముడు వానరుల సహాయంతో లంకకు వెడలి రావణునితో పోరు సలిపెను. రావణుని చంపెను. సీతతోను తన సోదరునితోను కలిసి రాముడు తన నగరము చేరెను. చాలా కాలము వైభవముతో జనులను పాలించెను.

## అభ్యాసం :

### I. పాఠంలోని 'ఇ' కారాంత, 'ఉ' కారాంత పదాలను ఏరి రాయండి.

| 'ఇ' కారాంత పదాలు, | 'ఉ' కారాంత పదాలు |
|---|---|
| మొదటి,.................. | రాజు.................. |
| .................. | .................. |
| .................. | .................. |
| .................. | .................. |

### II. ఆలోచించండి చెప్పండి.

1. రాముడు ఎవరి కుమారుడు ?
2. రాముడు సీతనెట్లు వివాహమాడెను ?
3. రావణుడు ఏమి చేసెను ?
4. జటాయువు రామునికి ఏమి తెలిపెను ?
5. రామునికి ఎవరితో మైత్రి కుదిరెను ?
6. హనుమంతుడు రామునికెట్లు సహాయపడెను ?



### III. కింది కథలను చదవండి. తరగతిలో సొంత మాటలలో చెప్పండి.

1. బాలల బొమ్మల భారత కథలు. 2. బుద్ధుని బొమ్మల జాతక కథలు.

**వ్యాకరణం.**

'రా, పో, ఓడ, గంట, చదువు'

ఉపా : నల్లబల్ల మీద రాసిన పదాలను చదవండి.

విద్యార్థి : రా, పో, ఓడ, గంట, చదువు.

ఉపా : ఏమి గమనించారు ?

విద్యార్థి : కొన్నింటిలో ఒకే అక్షరం, కొన్నింటిలో ఎక్కువ అక్షరాలు ఉన్నాయి. కానీ అర్థం అవుతున్నాయి.

ఉపా : అవును. అంటే
అర్థవంతమైన అక్షరము లేదా అక్షర సముదాయమును 'పదము' అంటాము. అలాగే అర్థవంతమైన పదము లేదా పదముల సముదాయమును వాక్యము అంటాము.

ఉదా : రాముడు దశరథుని కుమారుడు


# 13. ద్విత్వాక్షరాలు

క – ్క

గ – ్గ



ముక్కు




ముగ్గు

| | | | |
|---|---|---|---|
| అక్క | తక్కెడ | బొగ్గు | గుగ్గిళ్ళు |
| రెక్క | బొక్కెన | మొగ్గ | మగ్గము |
| తొక్క | చక్కెర | దగ్గు | దగ్గర |


నక్క ఊళ వేయును.

అక్క ముగ్గులు వేసింది.

**కింది చిత్రాలలోని అక్షరాలతో పదాలు రాయండి.**




______
______
______
______
______




______
______
______
______
______

- **మీకు తెలిసిన మరికొన్ని అర్థవంతమైన పదాలను రాయండి.**


  ఉదా: **పాప**, ______ , ______ , ______

- **కింది నీతి వాక్యాలను చదవండి.**
  **చూచి గుండ్రంగా రాయండి.**

  1. తల్లిదండ్రులను పూజించుము.
  2. చేసిన మేలు మరువకుము.
  3. గురువులను గౌరవించుము.
  4. దురాశ దుఃఖమునకు చేటు.



## చ – ౘ




నిచ్చెన

| | |
|---|---|
| గిచ్చు | అచ్చులు |
| చిచ్చు | కుచ్చులు |
| మచ్చ | పచ్చడి |

**తెలుగు భాషకు అచ్చులు పదహారు.**

## జ – ౙ



గజ్జెలు


| | |
|---|---|
| బజ్జీ | సజ్జలు |
| గుజ్జు | మజ్జిగ |
| బొజ్జ | బెజ్జము |

**బుజ్జి జడ కుచ్చులు వేసుకుంది.**

### చిత్రాలను చూసి పదాలు రాయండి.



సజ్జ చేను



__________



బొ – – క్క



__________

**వచనాలు :**

1. రాము బంతిని విసిరెను.
2. అమల ముగ్గు వేసింది.
3. రాము బంతులు విసిరాడు.
4. అమలు ముగ్గులు వేసింది.

ఉపా : వనజా! నల్ల బల్లపై రాసిన మొదటి రెండు వాక్యాలు చదువు.

వనజ : (1) రాము బంతిని విసిరెను. (2) అమల ముగ్గు వేసింది.

ఉదా : ఏమని అర్థం చేసుకున్నారు ?

వనజ : పై వాక్యాలలో బంతి, ముగ్గు అను పదాలు ఒకే సంఖ్యను బోధించుచున్నవి.

ఉపా : అవును బంతి ---- అంటే'ఒక బంతి' ముగ్గు --- అంటే 'ఒక ముగ్గు'
పై వాక్యాలలో బంతి, ముగ్గు అను పదాలు ఒక వస్తువును సూచించుచున్నాయి. కావున ఒక వస్తువును సూచించు పదాలను 'ఏకవచనము' అందురు.

ఉపా : కరుణా! నువ్వు నల్లబల్లపై రాసిన 3, 4 వాక్యాలు చదువు.


వనజ : (1) రాము బంతులు విసిరాడు. (2) అమల ముగ్గులు వేసింది.

ఉపా : ఏమని అర్థం చేసుకున్నారు ?

వనజ : పైన వాక్యాలలోని 'బంతులు, ముగ్గులు' అను పదాలు ఒకటికన్నా ఎక్కువ వస్తువులను సూచించుచున్నాయి.


ఉపా : ఇలా ఒకటి కన్నా ఎక్కువ వస్తువులను సూచించు పదాలను 'బహువచనము' అంటారు.

## ట – ట



పిట్ట

## డ – డ



లడ్డు

| | |
|---|---|
| చెట్టు | రొట్టెలు |
| పెట్టె | చుట్టము |
| పుట్ట | కట్టెలు |
| అట్ట | తట్టలు |

| | |
|---|---|
| బిడ్డ | గడ్డము |
| గడ్డి | అడ్డము |
| దుడ్డు | ఖడ్డీలు |
| తెడ్డు | వడ్డన |

మా ఇంటికి చుట్టాలు వచ్చారు.

లడ్డూలు అట్ట పెట్టెలో పెట్టారు.

- ఇచ్చిన అక్షరాలతో పదాలను పూరించండి.

(ట్ట, ట్టె, ట్టా, డ్డూ, డ్డు, డ్డి)

(1) ప ____ లు (2) క ____ లు (3) త ____ లు


(4) ల ____ లు (5) జి ____ (6) గ ____

- కింది పట్టికను పూరించండి.

| ఏకవచనము | బహువచనము |
|---|---|
| మగ్గము | మగ్గములు |
| | తొక్కలు |
| బజ్జీ | |
| | గజ్జెలు |
| రొట్టె | |
| | పాటలు |



## త – ా




కత్తెర

| | |
|---|---|
| ఎత్తు | విత్తులు |
| కొత్త | గిత్తలు |
| నత్త | బెత్తము |

**చిత్తుకాగితాలు చెత్తబుట్టలో వేయండి.**

## ద – ు



అద్దము

| | |
|---|---|
| ఎద్దు | ఇద్దరు |
| మిద్దె | మద్దెల |
| గద్ద | దుద్దులు |

**పెద్దల సుద్దులు చద్దిమూటలు.**

- ఖాళీలను **త్తు, ద్ద, ద్దె, త్తు** లతో పూరించండి.

(1) బె ____ ము (2) మ ____ ల (3) వి ____ లు (4) అ ____ ము

(5) గి ____ లు (6) ఇ ____ రు (7) చి ____ (8) దు ____ లు

**వాచకములు :**


ఉపా : డేవిడ్! నల్లబల్లపై రాసిన మొదటి వరుసలోని పదాలను చదువు.
డేవిడ్ : అన్న, రాజు, సలీమ్, బాలుడు.
ఉపా : మీరేమి గమనించారో చెప్పండి.
డేవిడ్ : ఇవన్నీ పురుషులను తెలియచేస్తున్నాయి.
ఉపా : అవును. వాటిని మహద్వాచకములు అని అంటారు. ఇప్పుడు రెండవ వరుసలోని పదాలను చదువు.
డేవిడ్ : గిరిజ, పిన్ని, ఆమె, బాలిక.
ఉపా : మీరేమి గమనించారో చెప్పండి.
డేవిడ్ : ఇవన్నీ స్త్రీలను తెలియచేస్తున్నాయి.
ఉపా : అవును, ఇవి స్త్రీ వాచక పదాలు. స్త్రీ వాచక పదాలను సూచించు వీటిని 'మహతీ వాచకములు' అని అంటారు. వాణీ! ఇప్పుడు మూడవ వరుసలోని పదాలను చదువు.
డేవిడ్ : పిట్ట, చెట్టు, కుర్చీ, బల్ల.
ఉదా : ఇవి పశుపక్ష్యాదులు, జడములను (కదలనివి) తెలియచేస్తున్నాయి. ఇటువంటి వాటిని 'అమహద్వాచకములు' అని అంటారు.

అన్న, రాజు, సలీమ్, బాలుడు.
గిరిజ, పిన్ని, ఆమె, బాలిక.
పిట్ట, చెట్టు, కుర్చీ, బల్ల.



CMYK 27

## న – ్న




కన్ను

| | |
|---|---|
| అన్న | అన్నము |
| గిన్నె | వెన్నెల |
| పిన్ని | సన్నాయి |
| వెన్న | కన్నము |

**అన్ని దానాలలో అన్నదానం మిన్న.**

## ప – ్ప



చిప్ప

| | |
|---|---|
| పప్పు | చెప్పులు |
| దుప్పి | దుప్పటి |
| తప్పు | కప్పలు |
| కొప్పు | నిప్పులు |

**ఆడిన మాట తప్పవద్దు.**

- గడినుడిలో దాగిన పదాలు రాయండి.

| | | | | |
|---|---|---|---|---|
| క | య | ప | మ | లు |
| వ | న్ను | త | ప్పు | జ |
| సు | ల | చె | వ | టె |
| క | న్న | ము | క | ప్ప |
| అ | క్ష | ము | వు | దు |

ఉదా : కన్ను

__________

__________

__________

__________

__________



- కింది పదాలను చదివి సరియైన గడిలో రాయండి.

(నాన్న, చిలుక, పెట్టె, సీత, ఆమె, బాలిక, అబ్బాయి, పిట్ట, పిచ్చుక, అమ్మాయి, గోపాలుడు, వాడు)

| మహద్వాచకము | మహతీవాచకము | అమహద్వాచకము |
|---|---|---|
| నాన్న | సీత | చిలుక |



CMYK 28

# 14. తొందరపాటు తగదు



షికారుగా ఒక చిట్టెలుకా
పొలాల గట్టున పోతుంటే
నింగి ఎగిరే కాకమ్మా
నేలవాలీ నోటను బట్టీ
ఇట్టేపైకి ఎగిరింది.







చిగురు మామిడీ కొమ్మలలో
కోకిల కుహూ అని అంటుంటే
పోటీ చేయగ తలచింది
తానూ ''కావ్'' అని పాడింది
నోటిలోని ఎలుక జారింది
కలుగులోకి చరచర దూరింది.



## వినండి – చెప్పండి.


1. చిట్టెలుక షికారుకి ఎక్కడికి వెళ్ళింది?
2. నీ వెప్పుడైనా షికారు కెళ్ళావా?
3. ఎవరితో వెళ్ళావు?
4. ఎక్కడికి వెళ్ళావు?




- నింగి అంటే ఆకాశం. నింగిలో ఎగిరే పక్షుల పేర్లు చెప్పండి.
- కొమ్మల్లో కూసే పక్షి ఏది?
- ఎలుక ఎక్కడ ఉంటుంది?
- దూరదర్శినిలో నీవు చూసిన కార్టూన్ కథలను చెప్పు.
- పక్షుల అరుపుల్ని రాయండి.

కోకిల ...................... కాకి .............................. కోడిపుంజు ........................

## కింది చిత్రాలను చూసి కథను చెప్పండి. పేరును రాయండి.



## బ – ్బ



మబ్బు

| | |
|---|---|
| దెబ్బ | సుబ్బులు |
| సబ్బు | అబ్బాయి |
| డబ్బా | కొబ్బరి |
| దిబ్బ | రబ్బరు |

**అబ్బాయి బెబ్బులి చూశాడు.**

## మ – ్మ



కొమ్ములు

| | |
|---|---|
| అమ్మ | అమ్మాయి |
| నిమ్మ | తమ్ముడు |
| సొమ్ము | అమ్మమ్మ |
| బొమ్మ | తుమ్మెద |

**అమ్మమ్మ బొమ్మలు కొన్నది.**



### గడినుడిలోని పదాలు రాయండి.

| | | |
|---|---|---|
| | రు | |
| స | బ్బు | జ |
| | మ | |


______

______

______

______

______




______

______

______

______

______

**విరామ చిహ్నాలు :**

ఉపా : వాక్యాలను చదవండి. ఏమి గమనించారో చెప్పండి.

విద్యా : వనజ పాట పాడింది. రాము ఆట ఆడాడు.

పై వాక్యాలు పూర్తి అర్థమును తెలియజేస్తున్నాయి. వాటి చివర బిందువు వుంది.

ఉపా : వాక్యము పూర్తి అయింది కావున వాక్యము చివర '.' పెట్టబడింది. దీనిని 'వాక్యాంత బిందువు' అంటారు. ఇప్పుడు కింది వాక్యము చదివి ఏమి గమనించారో చెప్పండి.

విద్యా : వనజపాట పాడి, ఇంటికి వెళ్ళింది.

వనజ పాటపాడి తరువాత కొంచెం ఆగి మిగిలింది చదివాము.


ఉపా : ఆగి చదవ వలసిన చోట పెట్టే గుర్తు ',' దీనినే స్వల్ప విరామం అంటారు.

1. వనజ పాట పాడింది.
2. రాము ఆట ఆడాడు.
3. వనజ పాట పాడి, ఇంటికి వెళ్ళింది.



CMYK 31

## య – ్య



చెయ్యి

| | |
|---|---|
| పొయ్యి | తాతయ్య |
| అయ్య | అత్తయ్య |
| నుయ్యి | బియ్యము |
| గొయ్యి | నెయ్యము |

**కయ్యము కన్న నెయ్యము మిన్న.**

## ర – ్ర



తొర్ర

| | |
|---|---|
| మర్రి | కర్రలు |
| గుర్రము | బుర్రలు |
| కర్రి | గొర్రెలు |
| వెర్రి | కర్రలు |

**చెట్టు తొర్రలో బుర్రు పిట్ట.**

- **గీతగీసిన అక్షరాలు సరి చేసి రాద్దాం.**


కొయ – కొయ్య

గొరె – గొ___

నెయి – నె___

బురు పిట్ట – బు___పిట్ట

తురు మంది – తు___మంది




ఉ.సూ: ఇటువంటి నినాదాలను తయారు చేయించండి.


- **కింది వాక్యాలు చదివి సరియైన విరామ చిహ్నాలు పెట్టండి.**

ఉదా : బంతి గోడకు తగిలి, కింద పడింది.

1. అమ్మమ్మ బొమ్మలు కొన్నది
2. అభిషేక్ ఓడిపోయానని కోపంతో ఆడనన్నాడు
3. జానకి ఇంటి పని చేసి ఆడుకుంటుంది
4. పావురం పైకి ఎగిరింది



## ల – ్ల




అల్లము

| | |
|---|---|
| వల్లి | నల్లేరు |
| నల్లి | మల్లెలు |
| బల్లి | పల్లీలు |
| చెల్లి | అల్లరి |

**తల్లి చెల్లికి మల్లెలు పెట్టింది.**

## వ – ్వ



గవ్వలు

| | |
|---|---|
| చువ్వ | దువ్వెన |
| బువ్వ | మువ్వలు |
| అవ్వ | నవ్వులు |
| నవ్వు | కొవ్వూరు |

**జిల్లేడు పువ్వు తెల్లగా ఉంటుంది.**

- **అక్షరాలు సవరించి అర్థవంతమైన పదం రాయండి.**

(1) ఉల్లెమ = ______ (2) అరిల్ల = ______ (3) ల్లిచె = ______

(4) జిడుల్లే = ______ (5) నులువ్వు = ______ (6) దునవ్వె = ______

**విరామచిహ్నాలు**

అబ్బో ! ఎంత పెద్ద గాలిపటం.
అమ్మా! వస్తున్నా.
నీ పేరేమిటి ?
నిన్న ఎక్కడికి వెళ్ళావు ?

ఉపా : నల్లబల్లపై రాసిన వాక్యాలు చదవండి

విద్యా : అబ్బో! ఎంత పెద్ద గాలిపటం. అమ్మా! వస్తున్నా.

ఉపా : పైవాక్యమందలి '!' గుర్తును ఆశ్చర్యార్థకం అంటారు.
ఈ చిహ్నమును ఆశ్చర్యము, విచారము సంబోధనను తెలుపు సందర్భములందు వాడతారు.
ఇప్పుడు తరువాతి వాక్యాలు చదవండి. వాటి చివర ఏ చిహ్నం ఉందో చెప్పండి?

విద్యా : నీ పేరేమిటి? నిన్న ఎక్కడికి ఎళ్ళావు ? వీటి చివర కొత్త గుర్తు వుంది.

ఉపా : పై వాక్యము చివర ఉన్న గుర్తును 'ప్రశ్నార్థక చిహ్నము '?' అంటారు.


- కింది వాక్యాలు చదివి సరియైన విరామచిహ్నాలను పెట్టండి.

ఉదా : ఆహా! ఏమిటా రుచి. (?/!/.)

1. శభాష్ నీవు చక్కగా పాడావు (?/!/.)
2. మీది ఏ ఊరు (?/!/.)
3. అయ్యో ఆ పాపకు దెబ్బ తగిలింది (?/!/.)
4. నీవు ఎందుకు రాలేదు (?/!/.)



## శ – ళ




నిశ్శబ్దము

నిశ్శేషం
శునశ్శేపుడు

**నిశ్శబ్దముగా ఉండవలెను.**

## స – ్స




ధనుస్సు

బస్సు
లెస్స
తేజస్సు
శిరస్సు
సరస్సు
తపస్సు

**దేశభాషలందు తెలుగు లెస్స.**

## ళ – ్ళ



మొసళ్ళు

కళ్ళు
కాళ్ళు
గోళ్ళు

గుఱ్ఱపు కళ్ళెము.
వెండి పళ్ళెము.

పళ్ళెము
గొళ్ళెము
కళ్ళెము

**సరియైన అక్షరాలతో పదాన్ని పూరించండి. (స్సు, ళ్ళు, శ్శే, ళ్ళా, స్స, ళ్ళె)**


1. శున_____పుడు  2. తప_____  3. లె_____

4. గో_____  5. ప____ము  6. బ____రి


# 15. సంయుక్తాక్షరాలు



కృష్ణుడు




చంద్రుడు



యజ్ఞము



యేసుక్రీస్తు



పద్మము




నక్షత్రాలు



విద్యార్థులు



వ్యాఘ్రము



సూర్యుడు



సరస్వతి



వర్షము



నాట్యము

ఆరోగ్యమే మహా భాగ్యము.

ఐకమత్యమే మహాబలము.

# ఒత్తుల వర్గీకరణ

గమనించండి : తెలుగు భాషలో ఒత్తులను మూడు విధాలుగా విభజించవచ్చు.

1. తలకట్టు తీసివేస్తే ఒత్తులుగా మిగిలే అక్షరాలు.





| గ | ఘ | చ | ఛ | ఝ | ట | ఠ | డ | ఢ | థ |
|---|---|---|---|---|---|---|---|---|---|
| ్గ | ్ఘ | ్చ | ్ఛ | ్ఝ | ్ట | ్ఠ | ్డ | ్ఢ | ్థ |





| ద | ధ | ప | ఫ | బ | భ | శ | ష | స | హ | ళ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ్ద | ్ధ | ్ప | ్ఫ | ్బ | ్భ | ్శ | ్ష | ్స | ్హ | ్ళ |






2. అదే రూపంలో ఒత్తులయ్యే అక్షరాలు.





| ఖ | జ | ఞ | ఙ | ఱ |
|---|---|---|---|---|
| ్ఖ | ్జ | ్ఞ | ్ఙ | ్ఱ |







3. రూపం పూర్తిగా మారి ఒత్తులయ్యే అక్షరాలు.

| క | త | న | మ | య | ర | ల | వ |
|---|---|---|---|---|---|---|---|
| ్క | ్త | ్న | ్మ | ్య | ్ర | ్ల | ్వ |

# 16. నీరు - మీరు (సంభాషణ)

**ఉపాధ్యాయిని** : ఇవాళ మనం ప్రకృతి వనరులలో పేర్కొనదగిన నీటిని గురించి చర్చించుకొందాం. మొదట నీరు మనకు ఎన్ని విధాలుగా ఉపయోగపడుతుందో చెప్పండి?

**మేరీ** : ఉదయం లేచిన దగ్గరనుంచి స్నానానికి, తాగడానికి, వంటకు, చెట్లను పెంచడానికి ఇలా అనేకరకాలుగా ఉపయోగపడుతుంది టీచర్.

**ఉపాధ్యాయిని** : చక్కగా చెప్పావు. మరి ఇంత విలువైన నీటిని మనం ఎలా పొదుపు చేసుకోవాలో ఒక్కొక్కరుగా చెప్పండి.

Y586RK



**రహీం** : కొళాయిలు కారుతుంటే వెంటనే కట్టేయాలి. ఆగకుండా బొట్టు బొట్టుగా కారుతుంటే దాని కింద పాత్రను పెట్టి నీరు వృధాగా పోకుండా చూడాలి. కుళాయిని మరమ్మత్తు చేయించాలి.

**ఉపాధ్యాయిని** : శభాష్! బాగా చెప్పావు.

**డేవిడ్** : టీచర్! వానాకాలంలో మేము వాననీటిని గంగాళాలలో, బాల్చీలలో పట్టి వాటిని బట్టలుతకడానికి, ఇల్లు కడగడానికి ఉపయోగిస్తాం.

**జలజ** : టీచర్! మా కాలనీలో వర్షపు నీటిని గొట్టాల ద్వారా ఇంకుడు గుంటలోనికి పంపుతారు. దీనినే రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ అని అంటారట.

**అవని** : టీచర్! రోజూ నేను ఇంటికి వెళ్ళగానే నా నీళ్ళ సీసాలో మిగిలిన నీటిని చెట్లకు పోస్తాను.

**ఉపాధ్యాయిని** : అలాగా! మంచిది. నీటి పొదుపు గురించి చాలా విషయాలు ఎంతో బాగా చెప్పారు. కానీ కేవలం తెలుసుకోవడం మాత్రమే కాదు. నీటిని మనందరం పాటించాలి. ఇతరులుకూడా పాటించేలా ప్రోత్సహించాలి.

**''ప్రతి నీటి బిందువు నీ ఆత్మబంధువు''**

ఉ.సూ: ప్రకృతి వనరుల ప్రాముఖ్యత, పర్యావరణ పరిరక్షణ వంటి విషయాలపై చర్చ జరిపించి, విద్యార్థులను బాధ్యత గల **''హరిత సైనికులు''**గా తీర్చిదిద్దాలి.



CMYK 37

# 17. రుచుల గేయం



చిమడకే చిమడకే ఓ చింతకాయ
నీవెంత చిమడినా నీ పులుపు పోదు




కరగకే కరగకే ఓ ఉప్పు గల్లు
నీవెంత కరిగినా నీ ఉప్పు పోదు



వేగకే వేగకే ఓ కాకరకాయ
నీవెంత వేగినా నీ చేదు పోదు



ఉడకకే ఉడకకే ఓ మిరపకాయ
నీ వెంత ఉడికినా నీ ఘాటు పోదు.








నమలనే నమలనే ఓ వక్క పలుకా
నే నెంత నమిలినా నీ వగరు పోదు



మరగనీ మరగనీ నే బెల్లం ముక్కను
నే నెంత మరిగినా నా తీపి నాదే.

**జతపరచండి :**

| | | |
|---|---|---|
|  | వగరు<br>చేదు |  |
|  | తీపి<br>ఉప్పన |  |
|  | కారం<br>పులుపు |  |

- ఉగాది పచ్చడి ఎలా చేస్తారు? అందులో ఏమేమి రుచులు ఉంటాయి? అలా ఎందుకు చేస్తారు? మీ పెద్దలను, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోండి.

**నామవాచకము, సర్వనామము:**

గౌరి, ముంబాయి, పుస్తకం
అతడు, ఆమె, అవి, మనము

**ఉపా** : నల్లబల్లపై మొదటి వరుసలోని పదాలను చదవండి. అవి దేన్ని తెలియచేస్తున్నాయో చెప్పండి.

**విద్యా** : గౌరి, ముంబాయి, పుస్తకం ఇవి పేర్లను తెలియ చేస్తున్నవి.

**ఉపా** : పేర్లను తెలియచేయు పదాలను 'నామవాచకములు' అందురు. ఇప్పుడు రెండవ వరుసలోని పదాలను చదవండి, గమనించండి

**విద్య** : అతడు, ఆమె, అవి, మనము.

**ఉపా** : ఇవి నామవాచకమునకు బదులుగా వాడబడ్డాయి. ఇట్టి వాటిని అనగా నామవాచకములకు బదులుగా వాడబడే పదాలను 'సర్వనామములు' అంటారు.

- **కింది వాక్యాలలో నామవాచకాలు, సర్వనామాలు గుర్తించండి.**

1. మేమంతా చంద్రపూరు వెళ్ళాము.
2. లక్ష్మి తమ్ముని పేరు భరత్.
3. నేను ఏనుగును చూచాను.
4. నిన్న బీరువా కొన్నాము.
5. గాంధీ తాత మన జాతి పిత.



# 18. నేనెవరు?



నేను పాఠాలు చెప్తాను.

ఉపాధ్యాయుడు

నేను ఉత్తరాలు ఇస్తాను.

తపాలా బంట్రోతు





నేను బట్టలు కుడతాను.

దర్జీ

నేను పరీక్ష చేసి మందులు ఇస్తాను.





నేను కుండలు చేస్తాను.

నేను వెండి, బంగారం నగలు చేస్తాను.













నేను కొయ్యసామాగ్రి చేస్తాను.

నేను బడికి వెళ్తాను.



# 19. ఐకమత్యమే మహాబలం

ఒకనాడు  లో  పావురాలను పట్టాలని నేలపై గింజలు చల్లి 
పరిచాడు.  లో ఎగురుతున్న  నేలపై వున్న  ను
చూసాయి. వాటిపై వాలాయి.  లో చిక్కు కున్నాయి. ఒక  ఇక్కడ
దగ్గరలో నామిత్రుడు  రాజు ఉన్నాడు. అతడు  కొరికి మనలను
విడిపిస్తాడు అన్నది. అన్ని  కలిసి  తో సహా  లోనికి
ఎగిరాయి.  వద్దకు వెళ్ళాయి. అతడు, అతని అనుచరులతో కలిసి  ను
కొరికి  అన్నింటిని విడిపించాడు.

- **కథను చదవండి. ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

1. పావురాలు వలలో ఎలా చిక్కుకున్నాయి?
2. పావురం మిత్రులతో ఏం చెప్పింది?
3. పావురాలన్నీ కలిసి ఏం చేశాయి?
4. పావురాలకు ఎవరు, ఎలా సహాయం చేశారు?
5. నీ వెప్పుడైనా సహాయం చేశావా? ఏం చేశావు? నాలుగు వాక్యాల్లో చెప్పు.

- **కింది వాక్యాలలో సర్వనామమును గుర్తించండి.**

1. అవి పుల్లటి పండ్లు.
2. నీవు, నేను కలిసి వెళ్దాము.
3. ఇవి ఇక్కడే ఉంచాలా?
4. ఆమె ఈ రోజు వస్తుంది.
5. మనమంతా భరతమాత బిడ్డలం
6. అతడు వల కొరికి మనల్ని విడిపిస్తాడు.

# ౨౦. సుమతీ !

ఉపకారికి నుపకారము
విపరీతము గాదు సేయ వివరింపంగా
నపకారికి నుపకారము
నెపమెన్నక జేయువాడె నేర్పరి సుమతీ!

తన కోపమె తన శత్రువు
తన శాంతమె తనకు రక్ష, దయ చుట్టంబౌ,
తన సంతోషమె స్వర్గము,
తన దుఃఖమె నరకమండ్రు తథ్యము సుమతీ!

వినదగు నెవ్వరు చెప్పిన
వినినంతనె వేగ పడక వివరింప దగున్
కనికల్ల నిజము దెలిసిన
మనుజుడె పో నీతిపరుడు మహిలో సుమతీ!

Y69PY6



ఉ.సూ: విద్యార్థులు పద్యాలలోని నీతిని తమ నిత్యజీవితాలలో ఉపయోగించుకునేలా ప్రోత్సహించండి.

గడినుడి పూరించండి.




| | |
|---|---|
| | |
| | ట్ట |




| | | |
|---|---|---|
| | | |
| | | వ్వ |
| ము | | |




| | | |
|---|---|---|
| | | |
| | | ను |
| శి | | |




| | |
|---|---|
| | |
| కొ | |




| | |
|---|---|
| | |
| | బ్బ |




| | |
|---|---|
| | రా |
| | |




| | | | |
|---|---|---|---|
| వి | | | |
| | | ర్థి | |




| | |
|---|---|
| | తొ |
| | |

కింది గడినుడి లోని తప్పులను సవరించండి.




| | |
|---|---|
| | మె |
| తొ | క |




| | | |
|---|---|---|
| | | బి |
| క | క | ర |




| | |
|---|---|
| | శు |
| గ | లం |


Last e.p.











































- पाठ्यपुस्तक मंडळाची वैशिष्ट्यपूर्ण पाठ्येत्तर प्रकाशने.
- नामवंत लेखक, कवी, विचारवंत यांच्या साहित्याचा समावेश.
- शालेय स्तरावर पूरक वाचनासाठी उपयुक्त.

पुस्तक मागणीसाठी www.ebalbharati.in, www.balbharati.in संकेत स्थळावर भेट द्या.

**साहित्य पाठ्यपुस्तक मंडळाच्या विभागीय भांडारांमध्ये विक्रीसाठी उपलब्ध आहे.**

ebalbharati

विभागीय भांडारे संपर्क क्रमांक : पुणे - ☎ २५६५९४६५, कोल्हापूर- ☎ २४६८५७६, मुंबई (गोरेगाव) - ☎ २८७७१८४२, पनवेल - ☎ २७४६२६४६५, नाशिक - ☎ २३९१५११, औरंगाबाद - ☎ २३३२१७१, नागपूर - ☎ २५४७७१६/२५२३०७८, लातूर - ☎ २२०९३०, अमरावती - ☎ २५३०९६५



మహారాష్ట్ర రాష్ట్ర పాఠ్యపుస్తక నిర్మితి మరియు పాఠ్యప్రణాళిక పరిశోధన సంస్థ, పుణె - 411 004.

तेलुगु सरल भारती इयत्ता ५ वी

₹ 25.00